ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

# మన సంస్కృతి - వన సంస్కృతి

## (కన్హైయాలాల్ మాణిక్ లాల్ మున్షీ గారి "అరణ్య సంస్కృతి" అనే వ్యాసానికి తెలుగు అనువాదం)

**అత్తోట సాంబశివ రావు,**

హిందీ లెక్చరర్., ప్రభుత్వ డిగ్రీ కళాశాల,గోదావరి ఖని, ఫోన్: 99089 22678

**ప్రొ. ఆర్.ఎస్. సర్రాజు**, యం. ఏ, పిహెచ్. డి

రిటైర్డ్ హిందీ ప్రొఫెసర్ & ప్రో వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

Received: 05/10/2024 Article Accepted: 25/10/2024

Published Online: 27/10/2024 DOI:10.53414/Sahithyatharangini.2024.2.201

**సారాంశం**

కన్హైయాలాల్ మాణిక్‌లాల్ మున్షీ రచించిన "హిమాలయ్ కీ ఓర్" వ్యాసంలో భారతీయ సంస్కృతిని వన సంస్కృతి (అరణ్య సంస్కృతి)గా విశదీకరించారు. భారతీయ ఋషులు, మునులు అడవుల్లో నివసిస్తూ సత్యాన్వేషణ ద్వారా జీవన పరమార్థాన్ని గ్రహించారని రచయిత పేర్కొన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, రామాయణం, మహాభారతం వంటి ప్రాచీన గ్రంథాలు వృక్షారాధన, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చాయని వివరించారు. చెట్లను నాటడం, పెంచడం, సంరక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని రచయిత నొక్కి చెప్పారు. 1950లో ప్రారంభమైన వన మహోత్సవం ద్వారా దేశవ్యాప్తంగా వృక్షారోపణకు ప్రాధాన్యం కల్పించబడిందని వివరించారు. అడవులు నీటి వనరులు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతకు మూలాధారమని రచయిత తెలియజేశారు. విచక్షణారహితంగా అడవుల నరికివేత వల్ల వాతావరణ మార్పులు, కరువు, వరదలు వంటి సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. భారతీయ సంప్రదాయంలో వృక్షాలను దేవతా స్వరూపాలుగా భావించి పూజించే ఆచారాన్ని గొప్ప సాంస్కృతిక విలువగా అభివర్ణించారు. ప్రతి పౌరుడు ప్రతి సంవత్సరం కనీసం మూడు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భారతీయ వన సంస్కృతిని పునరుద్ధరించడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ, జాతీయ అభివృద్ధి మరియు స్థిరమైన జీవన విధానం సాధ్యమవుతుందని ఈ వ్యాసం ప్రతిపాదిస్తుంది.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**ముఖ్య పదాలు:** వన సంస్కృతి (అరణ్య సంస్కృతి),పర్యావరణ పరిరక్షణ,వన మహోత్సవం,వృక్షారోపణ,భారతీయ సాంస్కృతిక వారసత్వం

మున్షీ గారు భారతీయ సంస్కృతిని అరణ్య సంస్కృతి లేదా వన సంస్కృతిగా భావించారు. వీరి అభిప్రాయం ప్రకారం "మన ప్రాచీన ఋషులు - మునులు అడవుల్లో ఉంటూ సత్యాన్వేషణ ద్వారానే జీవిత చరమ సత్యాన్ని సాక్షాత్కరించారు. మన ప్రాచీన గ్రంధాలూ వనాల గొప్పతనంతో నిండిపోయాయి. వేదాలు, ఉపనిషత్తులు పురాణాలు, ధర్మ శాస్త్రాలు రామాయణం, మహాభారతం, అభిజ్ఞాన శాకుంతలం మేఘదూత్ (మేఘ సందేశం) మొదలగు గ్రంధాలన్నీ మొక్కలు నాటటం -వాటిని సంరక్షించటాన్ని కళాత్మకంగా విపులీకరించాయి. అశోక చక్రవర్తి, హర్షవర్ధనుడు లాంటి గొప్ప రాజులు రోడ్డు కి ఇరువైపులా మొక్కల్ని నాటించారు. మన ధర్మంలో వృక్షాలను పూజించే విధానం ఉంది. వృక్షాలు మన ఆత్మీయులు. మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం చేపట్టి అడవుల్ని సంరక్షిస్తేనే ఈ దేశం ప్రగతి బాట పడుతుది".

స్వాతంత్ర్య భారత దేశంలో పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ గారి ప్రధమ మంత్రి మండలిలో మున్షీ గారు వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు. క్రీ.శ. 1950 వ. సంవత్సరంలో భారత దేశంలో "వన మహోత్సవం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వన మహోత్సవ కార్యక్రమం ప్రతి సంవత్సరం జూలై నెలలోని మొదటి వారంలో దేశమంతట నిర్వహిస్తారు ఈ కార్యక్రం ముఖ్య ఉద్దేశ్యం _ " అడవుల్ని సంరక్షించటం _ మొక్కల్ని నాటటం." "హిమాలయ్ కీ ఓర్" అనే వ్యాసంలో మున్షీ గారు పర్యావరణ సంరక్షణా మరియు దాని గొప్పతనాన్ని విపులీకరించారు. దేశంలోని వైవిద్యభరితమైన జీవ సంపదను కాపాడవలసిన కర్తవ్యం మనందరిది. కాబట్టి నాగరికుడైన ప్రతి పౌరుడు ప్రతి సంవత్సరం కనీసం మూడు మొక్కల్ని నాటాలి. వర్షారంభ కాలములో మొక్కల్ని నాటడం జాతీయ కార్యక్రమం కావాలి.

మన సంస్కృతి వన ప్రధానమైనది. ( భారతీయుల ) సనాతన శక్తి కి మూలాధారమైన ఋగ్వేదం వన దేవతల్ని మన సంస్కృతి వన ప్రధానమైనది. ( భారతీయుల ) సనాతన శక్తి కి మూలాధారమైన ఋగ్వేదం వన దేవతల్ని పూజింపమని చెబుతుంది. మను ధర్మశాస్త్రమైతే వృక్షాల్ని నరికిన వారని పెద్ద పాపిగా పరిగణించింది " ఎవరైతే చెట్లని నరికివేస్తారో వారు శిక్షార్హులు-చెరువు కట్ట మీద, రోడ్డుకి ఇరు వైపులా,

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

పొలాల గట్లకి, ఇళ్ళకి సరిహద్దుగా ఉన్న చెట్లని నరకటం అతి పెద్ద నేరం. " ఈ నేరానికి శిక్ష కూడా చాల కఠినాతి కఠినంగా ఉండేది. ఇంకా ఎవరైతే మొక్కల్ని నాటి పెద్ద చేస్తారో వాళ్ళు వారి ముప్పై వేల మంది పితరుల్ని ( పూర్వీకుల్ని పునర్జీవింప చేసినట్లని' దీనిలో చెప్పబడింది. అగ్ని పురాణం కూడా చెట్లని పూజించాలని నొక్కి చెబుతుంది. చెట్లు నాటే కార్యక్రమం స్నేహపూర్వకంగా మరియు వాటి ఆలనా-పాలన ( పెంచటం - పెద్ద చెయ్యటం సంరక్షించటం) కొడుకుతో సమానంగా చూసుకోవాలి.

పుత్రుడికి మరియు వృక్షానికీ తేడా ఉంది, ఎందుకంటే మన స్వార్థం కోసం ( పున్నామ నరకం నుండి కాపాడతాడని భావించి ) కొడుక్కి జన్మనిస్తాము కానీ " తరు పుత్రుల్ని " ( పుత్ర సమానులైన చెట్లని) మనం పరమార్థం కోసం పెంచి, పెద్ద చేస్తా ము ఋషులు మునులు లాగ మనం కూడా వృక్షాల్ని పూజించాలి. ఎందుకంటె " వృక్షాలు ద్వేష వర్జితాలు " ఎవరైతే చెట్లను నరుకుతారో, వారికి కూడా చెట్లు నీడనిస్తాయి పువ్వులు మరియు పండ్లని అందిస్తాయి కాబట్టి ఎవరైతే తెలివిగలవారో, మేధావులో, విద్వాంసులో, వాళ్ళు మొక్కల్ని నాటి, వాటికి నీరు పోసి, పెంచి పెద్ద చేసి సంరక్షించాలి.

మనం స్వర్గం గురించి మాట్లా డుకుంటూ, అదొక అద్భుతమైనదిగా, అద్వితీయమైనదిగా, అలౌకికమైనదిగా ఊహించుకుంటాము. కానీ, మొక్కల్ని నాటి, పెంచి వృక్షాలుగా పెద్ద చేసి ఇక్కడే స్వర్గ లోకాన్ని ఎందుకు సృష్టిచుకోలేము ? అఖండ భారత దేశాన్ని దాదాపు 40 సంవత్సరాల పాటు ఏలి ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధుడైగొప్ప చక్రవర్తి "దేవానాం ప్రియ ప్రియదర్శి రాజా సామ్రాట్ అశోక్" ఏమన్నాడంటే " నేను రోడ్లకి ఇరు వైపులా మొక్కల్ని నాటించాను, వీటి ద్వారా మనుషులకి, పశువులకి, పక్షులకి నీడ లభిస్తుంది మామిడి తోపుల్ని కూడాను సంరక్షించాను". నేడు భారత దేశం ఈ మహా రాజర్షి యొక్క రాజ చిహ్నాన్ని కేంద్ర ప్రభుత్వ రాజ ముద్రగా స్వీకరించింది. దాదాపు 23 వందల సంవత్సరముల క్రితమే ఈ అశోక చక్రవర్తి అఖండ భారత దేశంలో మొక్కల్ని నాటించటం ద్వారానే దేశ ప్రజల మధ్య ఎటువంటి ఇక్యమత్యాన్ని పెంపొందించాడో, అదే సఖ్యతని మనం కూడాను పెంపొందించాలి. ధమ్మ అశోక్ ద్వారా ఇవ్వబడిన ఈ సందేశాన్ని దేశంలో ప్రసరింపజేయలేమా? ఈ సందేశాన్ని విన్న తరువాత ఖచ్చితంగా మనం మా పూర్వీకులు కూడాను రోడ్డు కి ఇరు వైపులా మనుషులకి, పశు పక్ష్యాదులకి నీడ నిచ్చే వృక్షాలని పెంచి, పెద్ద చేసి, సంరక్షించారని భారత దేశ భావి పౌరులు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తాము.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

సమానత -సౌభ్రాతృత్వాన్ని ఒకానొక సమయంలో మన సంస్కృతి సర్వాంగ సుందరమైన జీవితంలో సమత పెంపొందించింది. మన ఆర్థిక జీవితం (స్తో మత) మీద కూడాను దాని ప్రభావం ఉండేది. కానీ, నేడు మనలో ప్రతిఒక్కరము ఈ ప్రశ్నలన్నింటికి ఒకరి నుండి మరొకరం దూరంగా జరిగాము. నిజమేమంటే అందరి జీవితం ఒక్కటే, అది కూడాను అభేద్యమైనది. ఈ సత్యాన్ని చూడగలిగే కళ మన చేతుల్లో నుండి జారి పోయింది కానీ, నాకైతే ఏమనిపిస్తుందంటే- ఎప్పటి వరకైతే మనలో జాతీయ భావం (జాతీయ ఆత్మ విశ్వాసం) పెంపొందదో అప్పటి వరకు ఈ భయంకరమైన పరిస్థితులను అధిగమించే శక్తి లభించదు. కాబట్టి తిరిగి మరొకసారి ఉద్యమ స్ఫూర్తితో మనందరిలోని జాతీయ భావాన్ని (జాతీయ ఆత్మను ) మేల్కొలపాలి.

నేడు మన ముందున్న అతి పెద్ద ప్రశ్ననే తీసుకుందాం. పూర్వం భారత దేశంలో ఎప్పుడూ ఆహారానికి కొరత ఏర్పడలేదు. గతంలో భారత దేశం ధనంతోను, ధాన్యంతోను సమృద్ధిగా ఉండేది. కానీ, నేడు ఈ దేశంలో ఆ కొరత - కరువు మన ముందు తాండవం చేస్తోంది ఏ అన్నపూర్ణ అయితే ఇప్పటి వరకు సుజలాం', 'సుఫలాం', 'శస్యశ్యామలంగా', ఉందో అది క్షీణించింది. కొంత కాలం నుండి భారత దేశం తన సంతానానికి కూడా ఆకలి దప్పిక తీర్చలేక పోతుంది. ఎందుకంటే మన సాంస్కృతిక ప్రణాళిక ఏదైతే ఉందో దాన్ని కొత్త కోణంలో చూసే శక్తి మనలో సన్నగిల్లింది కానీ, ఈ మాటను తప్పక అర్థం చేసుకోండి నవీన దృష్టి కోణాన్ని పెంపొందించుకోకుండా మనం ఆధునిక యుగంలోని నవీన జీవిత విధానంలో నిలబడలేము.

"వృక్షాలే జలాధారం, జలమే ఆహారం ఆహారమే జీవనాధారం (జీవనం) " ఈ వాక్యం నగ్న సత్యం. నేడు భారతీయులందరి హృదయాల్లో అసంతృప్తి నిండి ఉంది ఎందుకంటె నీటిని సంగ్రహించే ప్రాచీన పద్ధతుల్ని మనం అవలంభించటం లేదు. మన దగ్గర నీటి నిల్వలు లేవు, స్థిరంగా వర్షాలు కురవటం లేదు అయినప్పటికీ మన ఆలోచనలు /బుద్ధి మార లేదు మనం మనకు ఉపయోగపడని విధంగా కొత్తగా తయారయ్యము. దీని ప్రభావం గురించి మనకు ఏ విధమైన దిగులు చింత లేదు. చెట్లను విచక్షణా రహితంగా నరకటం మొదల పెట్టాము మొక్కల్ని నాటే కార్యక్రమం ఈ రోజుల్లో ఒక ఫాషన్ గా మారింది కానీ, మొక్కల్ని నాటడం, నీరు పోయడం, వాటిని సంరక్షించడంలోని భక్తి భావం మనలో లోపించింది. పేరుకు మాత్రమే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టరాదు. ఇది ఒక తూ తూ మంత్రం కాకూడదు. మొక్కుబడిగా సాగకూడదు. చెట్ల పెంపకం పట్ల మనలో తపన పెరగాలి, వాటి పట్ల మన ఋణానుబంధాన్ని -

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

నేమరువేసుకోవాలి. వృక్షాల్ని మనకు ఆత్మీయ మిత్రులుగా మలచుకోవాలి. చెట్ల పట్ల మన మనస్సులో భక్తి భావం పెంపొందాలి. మనకు మనమే మన అంతరాత్మలో చెట్ల వలన మనం పొందే ఉపకారాన్ని స్వీకరించాలి. కొంత మంది వృక్షాల్ని రక్షించటం కోసం వాళ్ళ ప్రాణాల్ని సైతం త్యాగం చేసారు. రాజస్తాన్ లోని విస్నోయి ప్రజలు ఈ త్యాగం చేసి చూపించారు. 250 సంవత్సరముల క్రితం జోధ్పూర్ సంస్థానంలో చెట్లను నరక్కుండా కాపాడటం కోసం ఖేజడీ గ్రామంలో 272 మంది గ్రామీణులు తమ ప్రాణాల్ని బలి దానం చేసారు. ప్రపంచంలో ఇటువంటి ఉదాహరణ మనకు ఎక్కడా కనబడదు.

సర్వశ్రేష్ఠమైన, సౌందర్యవంతమైన మన సంస్కృతి సరస్వతీ నదీ పరీవాహక ప్రాంతంలో ఉద్భవించింది. భారతీయ ఆత్మకి ప్రధాన ఆధార భూతమైన మహాభారత కథని నైమిశారణ్యంలోని వనాలలోనే శౌనక్ ముని మనకు విన్పించాడు. మనకు సంబంధించిన మన తపో వనాల్లో నే ఋషులు- మునులు నివాసం ఉండేవారు. వీరు తమ జీవితాంతం అడవుల్లో నే ఉంటూ మనిషి జీవించటానికి కావలసిన సంస్కారాన్ని, ఆత్మ - సంయమ్మాన్ని, మనో భావాల్ని మరియు మనో నిర్మారాన్ని దృఢ పరుచుకున్నారు. నేటి మన జీవితాల్లో కనిపించే ఉత్సాహం బృందావనంతో పెనవేసుకొని ఉంది ఈ బృందావనాన్ని మనం ఎలా మరిచిపోగలం ? అక్కడే కృష్ణ భగవానుడు యమునానది ఒడ్డున నాట్యం చేస్తూ మొగ్గలు- పువ్వులు సృష్టించే సంగీతంతో పాటు తన వేణు గానాన్ని వినిపించాడు. అతని పిల్లని గ్రోవి - సుమధుర సంగీత స్వరాలతో నేడు కూడాను మన చెవుల్లో రింగుమని మారు మ్రోగుతుంది.

మనకు మన పూర్వీకుల నుండి ప్రకాశవంతమైన సంస్కృతి లభించింది. కానీ, నేడు మనం అయోగ్యులమై దాన్ని కాపాడలేకపోతున్నాము. ఎంతో ఆత్మీయంగా పెరిగి, సంరక్షించబడిన అడవుల్ని నరికివేస్తున్నాము మొక్కలు నాటే మంచి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని మరిచిపోయాము. వృక్షాల్ని పూజించటానికి మన జీవితంలో స్థానమే కాదు సమయమే లేకుండా పోయింది. శకుంతల మనకు ప్రాతఃస్మరణీయురాలు. అయినప్పటికీ మన స్త్రీలలో నుండి శకుంతల ఆత్మ (వెళ్ళిపోయింది) అదృస్యమైయ్యింది. అనగా మన శకుంతల ప్రాతః కాలమందే నిద్ర లేచి క్రమం తప్పకుండా మొక్కలకి నీళ్ళు పోసేది. శకుంతల మొక్కలకి నీళ్ళు పోయకుండా పచ్చి మంచి నీళ్ళు కూడాను ముట్టు కునేదికాదు. శకుంతల స్వతహాగా అలంకార ప్రియురాలు, అయినప్పటికీ మొక్కలు వృక్షాలు విలపిస్తాయని ఆలోచించి తను అలంకరిచుకోవడానికి పువ్వుల్ని కోసుకునేదే కాదు. పార్వతీ దేవి అయితే ( హిమాలయాల్లో ని)

దేవదారు వృక్షాల్ని తన కొడుకులుగా భావించి, తల్లి తన బిడ్డలకు పాలిచ్చి పెంచినట్లు దేవదారు వృక్షాలకు నీరు పోసి పెంచి, పెద్ద చేసి సంరక్షించింది. మన కుటుంబాల్లో ని కొంత మంది మహిళలు నేటికీ తులసి, రావి, మర్రి, జమ్మి, వేప మొదలగు వృక్షాలకి నీరు అర్పించకుండా పచ్చి మంచి నీళ్ళు కూడా త్రాగటం లేదు. పురుషులతో పోల్చినప్పుడు స్త్రీలే ఎక్కువగా మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్నారు. తల్లే తన పిల్లలకి విలువలతో కూడిన తొలి పాఠాలు బోధిస్తు ంది అందుకనే తన పిల్లలకి తల్లే తొలి గురువు ఈ సాంప్రదాయాన్ని కాపాడవలసిన భాద్యత మనందరిది.

శోభాయమానమైన వట వృక్షాలు, కల్ప తరువులు, చల్లటి నీడనిచ్చే చెట్లు, ఆరోగ్యాన్ని కాపాడే ఔషధ మొక్కలు పట్ల మన పూర్వీకుల్లో ఉన్న భక్తి భావం ప్రేమ తత్వం, వాత్సల్య గుణం మొదలగున్నవి మనలో కూడాను పెంపొందాలి. మనం మన వన ప్రధానమైన సంస్కృతి వైపు ముందుకు సాగిపోవాలి. మనం వనాల చల్లటి నీడలో పుట్టాము చెట్ల ఆకుల మీద ఉండే (ప్రభాత కాలపు) సూర్యోదయ కాలపు నీటి బిందువుల్ని ఆస్వాదించాము. వాసంత సమీరంలో లయబద్ధంగా ఊగే చెట్ల కొమ్మలు - ఆకుల్లో నుండి ప్రసరించే చంద్ర కిరణాల సౌందర్యంతో పాటు నృత్యానికి సంబందిచిన మొదటి పాఠాన్ని చదువుకున్నాము. ఈ సంస్కృతికి చెందిన మూల సిద్ధాంతాల్ని ఆధునిక జీవితంలోకి తీసుకురాగాలము ప్రతి కాలంలోను తమ సంస్కృతితో ప్రేరణ పొంది మనం మన విలువలకి ఆధార భూతమైన ప్రధాన భావాల్ని దృఢ పరుచుకున్నాము. ఇంతేకాదు, విభిన్న కాలాల్లో ఏవైతే భేదాభిప్రాయాలు ఉత్పన్నమైయ్యేయో భారతీయులందరూ వీటిని నిర్మూలించటం కోసం ఈ ఆధారభూతమైన విలువలకి శక్తిని ప్రసాదించి ప్రచారాన్ని కల్పించారు. ఈ విలువలే మన ఆంతరిక శక్తికి మూలాధారం. ప్రాచీన భారత దేశంలో చెరువులు, బావులు త్రవ్వించటం, యాత్రికులు బాటసారుల విశ్రాంతి కొరకు ధర్మ సత్రాలు నిర్మించటం మరియు మొక్కల్ని నాటటం మొదలగున్నవి పుణ్య కార్యక్రమాలుగా భావించేవారు. మహా కవి తులసీదాసు అభిప్రాయం ప్రకారం - " పరోపకారాన్ని మించిన ధర్మం మరొకటి లేదు " (పరహిత్ సరిస్ ధరం నహీ భాయ్) -

ఈ విధంగా చూసినప్పుడు మొక్కల్ని నాటడం (నీరు పోయడం, పెంచడం, పెద్దచేయడం) సంరక్షించడం అన్నింటి కన్నా అతి పెద్ద పరోపకారం. మొక్కల్ని వృక్షాల్ని పూజించటం మన సంస్కృతిలో ఒక భాగం. వట సావిత్రీ మొదలగు వ్రత సంబంధ పండుగ సమయాల్లో మన దేశంలోని మహిళలు చెట్లకినీరు

పోస్తారు పూజిస్తారు. కుంకుమ, పసుపు, అక్షింతలు, నైవేద్యమూ పెడతారు. రావి, మఱ్ఱి, మేడి, వేప, జమ్మి మొదలగు చెట్లలో, తులసి మొక్కలో భగవంతుడు నివసిస్తా డని విశ్వసిస్తారు ఈ చెట్లన్నీ మనిషిలో ఆధ్యాత్మిక శక్తిని- భక్తి భావాన్ని పెంపొందించే ప్రధాన వనరుగా భావించబడుతున్నాయి.

మన దేశంలో అత్యంత వైవిధ్యభరితమైన వాతావరణం ఉంది. ఈ దేశంలో ఆరు ఋతువులు ఏర్పడతాయి. ఆయా ఋతువుల్లో ప్రత్యేకమైన చెట్లు పూసి ఫలాల్ని అందిస్తున్నాయి వివిధ రకాల పంటలు పండుతున్నాయి. ఇలాంటి వైవిధ్యభరితమైన వాతావరణం, విభిన్నమైన మరియు ప్రత్యేకమైన ఋతువులు ప్రపంచంలో మరే దేశంలోనూ కనిపించవు ప్రపంచంలోనే సంవత్సర కాలంలో అత్యంత అధిక వర్షపాతం కురిసే ప్రదేశం అస్సాం (అసోం) రాష్ట్రంలోని చేరాపూంజి (ఇప్పుడు మాసిన్రం ) మన దేశంలోనే ఉంది. ఉత్తరాన హిమాలయ పర్వతాల్లోని ఎత్తైనశిఖరాలు మరియు దట్టమైన అడవులు మంచుతో కప్పబడి ఉంటె, దక్షిణాన దండకారణ్యం ఉంది. యమునా నదీ పరీవాహక ప్రాంతంలో బృందావనం ఉంటే, పచ్చిమ బెంగాల్లో ని గంగా మైదానంలో సుందర వనాలు విస్తరించాయి. తూర్పు పడమరన రమ్యమైన, అత్యంత సుందరమైన, మలయ మారుత భరితమైన పచ్చిమ తూర్పు కనుమలు ఉంటే, మధ్య భారతంలో దక్కన్ పీఠభూమి ఉండగా, పచ్చిమాన రాజస్తాన్ లో థార్ ఎడారి ఉంది. దేశంలోని ఈ వైవిధ్యభరితమైన జీవ సంపదను కాపాడవలసిన కర్తవ్యం మనందరిది. కాబట్టి నాగరికుడైన ప్రతి పౌరుడు ప్రతి సంవత్సరం కనీసం మూడు మొక్కల్ని నాటాలి. వర్షారంభ కాలములో మొక్కల్ని నాటడం జాతీయ కార్యక్రమం కావాలి

"పర్యావరణ సంరక్షణ" ఈ దృష్టి కోణంలో ఆలోచించినప్పుడు అడవులకి అత్యంత ప్రాధాన్యత ఉంది ప్రకృతి సమతుల్యాన్ని కాపాడాలంటే దేశంలోని 33% భూభాగం అడవులతో విస్తరించి ఉండాలి. కానీ, దురదృష్టం కొలది మనదేశంలో ఇప్పుడు కేవలం 11% భూభాగమే అడవులతో విస్తరించి ఉంది. ప్రాచీన భారత దేశంలో 50% కంటే ఎక్కువ భూభాగం దట్టమైన వనాలతో విస్తరించి ఉండేది. (భారతీయ సంస్కృతి) "మన సంస్కృతి ప్రధానంగా వన

సంస్కృతి" లేదా "అరణ్య సంస్కృతి" గా గుర్తించబడింది. మన ఋషులు మునులు మరియు తపస్వీ సంపన్నులు వనాల్లో ఉంటూ నిరంతరం సత్యాన్వేషణ కొనసాగించారు. అడవులను పెంచి - సంరక్షించటం వలనే వాతావరణంలో లేదా పర్యావరణంలో సమతుల్యత సాధ్యమౌతుంది. సెలయేర్లు, నదులు, కాలువలు, వాగుల జన్మ స్థానాలు అడవుల్లో ఉండే కొండ కోనల్లోన్నే ఉన్నాయి అడవులు మనకి

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

కలపను, వంటచేరుకును, పశుపక్ష్యాదులకు మేతను ఆహారాన్ని, పూలు ఫలాల్ని, ఔషదాల్ని, ఇంకా మరెన్నో అనేక రకాలుగా ఉపయోగపడే వస్తు వుల్ని ప్రసాదిస్తున్నాయి అడవులు ప్రాణవాయువుకు మూల కేంద్రాలు. అడవుల్లో జీవ వైవిద్యం (Biodiversity) మనకు దర్శనమిస్తుంది అనేక రకాల జీవ- జంతువులు, పశుపక్ష్యాదులు వనాల్లో ఆశ్రయం పొందుతాయి. జీవ - జంతువులు మరియు చెట్లు చేమల సంబంధం ప్రధానమైనది మరియు విడదీయరానిది (అవిచ్చిన్నమైనది). జనాభా పెరుగుదల, నగరీకరణ, పారిశ్రామికీకరణ మరియు వినియోగ సంస్కృతి కారణంగా అడవులు అత్యంత వేగంగా నసించిపోతున్నాయి. దీని దుష్పరిణామం సర్వత్రా కనిపిస్తూనే ఉంది వాతావరణంలో ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. అతివృష్టి అనావృష్టి ఏర్పడుతుంది అనగా అసంబద్ధంగా వరదలోస్తున్నాయి, భూసారం కొట్టుకుపోతుంది మరియు కరువు కోరలు చాస్తూ ఉంది ఎడారి ప్రాంతం విస్తరిస్తూ పోతుంది ఇటువంటి పరిస్థితుల్లో మనందరి తక్షణ కర్తవ్యం ఏమిటంటే విస్తరించి ఉన్న అడవుల్ని సంరక్షిస్తూ, మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టి గాయపడిన భరత భూమిని పునః " హరిత వసుంధర " గా తయారు చేయాలి. "అడవులుంటేనే నీరుంటుంది, నీరుంటేనే జీవనం కొనసాగుతుంది" తీవ్రమైన ఎండలో చల్లటి గాలిని, నీడనిచ్చే చెట్ల యొక్క ఉపకారాన్ని ఎప్పటికీ మరిచిపోలేము.

వసంత కాలంలో చిగురించిన వృక్షాల సౌందర్యాన్ని మనం ఎన్నటికీ మరిచిపోలేము. శ్రేష్ఠమైన వట వృక్షాలకు కల్పతరువులకు లభించే గౌరవాన్ని ఎప్పుడును మరిచిపోలేము. అనుభవజ్ఞులైన వృద్ధ ఋషుల్లా గా లోక కళ్యాణంలోనే జీవన సాఫల్యం ఉందని భావించే ప్రతి స్త్రీ- పురుషుడు అడవుల ప్రాధాన్యతని, వృక్షాల గొప్పతనాన్ని అర్థం చేసుకొని, కన్న కొడుకుల్లా గా వాటిని పెంచి పెద్ద చేసి, సంరక్షించినట్లయితే భారత దేశంలోని ప్రతి నగరం, ప్రతి గ్రామం ఉల్లా సభరితమైన జీవనంతో నిండిపోతుంది. "వృక్షో రక్షితి రక్షితః" అనగా ఎవరైతే చెట్లను కాపాడుతారో వారిని వృక్షాలు సంరక్షిస్తాయి (చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయి).

==================================================

కృతజ్ఞతలు.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

1. బోర్డ్ అఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్- హైదరాబాద్, యునైటెడ్ ఆంధ్రప్రదేశ్ వారు తెలుగు అకాడెమి ద్వారా 2008 లో ప్రచురించిన ఇంటర్ ప్రధమ సంవత్సరం హిందీ టెక్స్ట్ బుక్ లోనిది ఈ వ్యాసం. బోర్డ్ వారికి మరియు ఇంటర్మీడియట్ -హిందీ పాఠ్య పుస్తక్ నిర్మాణ్ సమితి (2008) ఛైర్మన్ ప్రొ. యశ్వంత్ జాదవ్ గార్కి.

2. అడిగిన వెంటనే హిందీ వ్యాసాన్ని అందిచిన ఖమ్మం లోని శాంతి నగర్ ప్రభత్వ జూనియర్ కాలేజీ హిందీ లెక్చరర్ శ్రీమతి బసమ్మ గార్కి

అనువాదకులు : ప్రొ. ఆర్. ఎస్. సర్రాజు, అత్తోట సాంబశివ రావు

**హిందీ రచయిత పరిచయం :** కన్హైయాలాల్ మాణిక్ లాల్ మున్షీ గారు గుజరాత్ రాష్ట్రంలోని భరుచ్ నగరంలో క్రీ. శ. 1887 వ. సంవత్సరంలో జన్మించారు. వీరికి బరోడా విశ్వవిద్యాలయంలో అరవింద్ మహర్షితో పరిచయం ఏర్పడింది. మున్షీ గారు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అనేక సార్లు జైలుకు వెళ్లి వచ్చారు వీరు వకీలుగా ప్రసిద్ధి చెందారు వీరు గొప్ప పత్రికా రచయిత. గాంధీజీ సంపాదకత్వంలో వెలువడే "యంగ్ ఇండియా" పత్రికకు సహ్ సంపాదకుడిగా పని చేసాడు. ఇంకా అనేక పత్రికలకి సంపాదకులుగా ఉన్నారు. వీరు గుజరాతి భాషలో లబ్ధప్రతిష్టుడైన రచయిత అయినప్పటికినీ భారత కేంద్ర ప్రభుత్వ అధికార భాషైన హిందీ పట్ల మున్షీ గారి మనసులో అపరిమితమైన శ్రద్ధా శక్తులుకన్పిస్తాయి భారతీయ సంస్కృతిని - తత్వశాస్త్రాన్ని దేశ విదేశాల్లో ప్రచారంచేయటం కోసం " భారతీయ విద్యా భవన్ " అనే సంస్థనుస్థాపించారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయటంలో ప్రముఖ పాత్ర పోషించారు క్రీ.శ.1948 వ. సంవత్సరంలో హైదరాబాద్ సంస్థానంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్నారు.

గ్రంథసూచిక

**బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్.** *ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం హిందీ పాఠ్యపుస్తకం.* తెలుగు అకాడమీ, 2008.

**మున్షి, కన్హైయాలాల్ మాణిక్‌లాల్.** *హిమాలయ్ కీ ఓర్.* భారతీయ విద్యా భవన్, వివిధ ముద్రణలు.

**మున్షి, కన్హైయాలాల్ మాణిక్‌లాల్.** *జీవిత సృజనాత్మక కళ* (*The Creative Art of Life*). భారతీయ విద్యా భవన్, 1968.

**గాడ్గిల్, మాధవ్, మరియు రామచంద్ర గుహ.** *భారతదేశ పర్యావరణ చరిత్ర* (*This Fissured Land: An Ecological History of India*). ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, 1992.

ISSN:3048-5908 Impact Factor: 3.63 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024

**శివ, వందన.** *జీవన సంరక్షణ: మహిళలు, పర్యావరణం మరియు అభివృద్ధి* (*Staying Alive: Women, Ecology and Development*). కాళి ఫర్ ఉమెన్, 1988.